## జేఎన్టీయూహెచ్ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజలు



కేపీహెచ్బీ కాలనీ: జేఎన్టీయూహెచ్లోని రేణుకా ఎల్లమ్మ దేవాలయ 15వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం దేవాలయంలో వీసీ కిషన్కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా పూజలు చేశారు. పూజల్లో రెక్టార్ విజయ్కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్రావు, కళాశాల ప్రిన్సిపాల్ జీవీఎన్రెడ్డి, ఫైనాన్స్ ఆఫీసర్ నాగేంద్ర పాల్గొన్నారు. జూలై 13న బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఎప్సెట్కు 94 వేల మంది వెబ్ ఆప్షన్లు

- రేపు మాక్ సీట్ల అలకేషన్

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో ఫస్ట్ ఫేజ్ టీజీ ఎప్సెట్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ముగిసింది. మొత్తం 95,256 మంది సర్టిఫికేట్ల వెరిఫికేషన్ లో పాల్గొనగా.. 94.059 మంది వెబ్ ఆప్షన్ ప్రక్రియలో పాల్గొన్నారని టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. 56.63 లక్షల వెబ్ ఆప్షన్లు పెట్టారని.. అత్యధిక ఒక విద్యార్థి 1051 ఆప్షన్లు ఇచ్చారని వెల్లడించారు. ఈ నెల 13న మాక్ సీట్ల అలకేషన్ ఉంటుందని పేర్కొన్నారు. కాగా, ఈ నెల 14,15 తేదీల్లో వెబ్ ఆప్షన్లలో మార్పులు చేసుకునేందుకు అవకాశం ఉండగా.. 18న ఫైనల్ సీట్ల అలాట్మెంట్ ఉంటుంది.

# జేఎన్టీయూలో రేణుకాఎల్లమ్మకు పూజలు

కూకట్పల్లి, న్యూస్టుడే: జేఎన్టీయూలో రేణుకాఎల్లమ్మ దేవాలయం ఏర్పాటు చేసి 15ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన జరిగింది. వీసీ ప్రొఫెసర్ టి.కిషన్కుమార్రెడ్డి, రెక్టార్ డాక్టర్ కె.విజయ్కుమార్రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి అమ్మవారికి పూజలు చేశారు. ఈ నెల 13న బోనాల వేడుకలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వివిధ విభాగాల డైరెక్టర్లు, బోధన, బోధనేతర ఉద్యోగులు పాల్గొన్నారు.



పూజల్లో వీసీ టీకేకే రెడ్డి తదితరులు